## వామపక్ష పార్టీల, వామపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా

### బొగ్గు బ్లాక్లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్





పెద్దపల్లి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- తేది 05:07:2024 నాడు బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా లో మాట్లాడుతున్న సి పి ఐ.ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు తోకల రమేష్ జిల్లా నాయకులు ఆడపు శంకర్, గూడూరి వైకుంఠం, కె.రాజ్ కుమార్, రాసపెల్లి వాస్తవ్, కె.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 500 బొగ్గు గనులను బహిరంగ వేలానికి పెట్టి ఇప్పటికే 300 బొగ్గు గనులను అమ్మేసింది. తెలంగాణలో 60 గనులను వేలానికి పెట్టి తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను అమ్మకానికి పెట్టింది. ఇతర రాష్ట్రాలలోని గనులను ఆ రాష్ట్రానికే నామినేషన్ పద్ధతిన కేటాయించింది. సింగరేణి పై మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సింగరేణి గనులు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. ప్రజా ఉద్యమాల ద్వారానే మోడీ ప్రభుత్వ విధానాలను అడ్డుకోగలుగుతాం. ఇప్పటికైనా బొగ్గుగనులను సింగరేణి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలనిహొ డిమాండ్ చేశారు.




# సార్ కు సలాం కొట్టిన రైతన్నలు





- వర్షం పడుతున్న విధి నిర్వహణలో తహసిల్దార్
- జీవన్గి లో సర్వే నంబర్ 162 భూముల సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్న తహసిల్దార్
- రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు, సహకరించండి

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూలై 05 :- బషీరాబాద్ మండలంలోని జీవన్గి గ్రామంలోని సర్వే నంబర్ 162 లోని దాదాపుగా 94 ఏకరాల ఇన్నాం భూములు దళితులకు ఉన్నాయి.ప్రత్యేక తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందలేవు. తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ వై వెంకటేష్ శుక్రవారం నాడు తన సిబ్బందితో పాటు జీవన్గి గ్రామం చేరుకుని ఇన్నాం భూములను పరిశీలించారు. పరిశీలిస్తున్న సమయంలో వర్షం కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా రైతులతోపాటు భూములను పరిశీలించారు.అలాగే వర్షం పడుతున్న సమయంలో బురదలోనే తహశీల్దార్ కూడా రైతులతో పాటు దాదాపు మూడు కిలోమీటర్ల మేర నడిచి రైతుల మన్ననను పొందాడు. తహశీల్దార్ కు గ్రామ రైతులు కూడా సహాయంగా ఉండి భూముల వివరాలు తెలపడం మరియు సమస్యలను కూడా తహసిల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి తహసిల్దార్ కూడా రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన్నాని తెలిపారు. ఇంకా రికార్డులో లేని భూముల విషయంలో కూడా తన వంతుగా రైతులకు సహాయం చేసి వారికి కూడా పట్టాలు అందేలా తగు చర్యలు తీసుకుంటామాని మిగతా రైతులకు కూడా భరోసా ఇవ్వడం జరిగింది. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముందుగా అన్ని క్లియర్ గా ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి, మిగిలిన భూములను రెండవ విడతగా పరిశీలించి వారికి కూడా పట్టాలు పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్గి గ్రామస్తులు కే వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృపాదానం, వై అంజీలప్ప, ఆర్ అంజీలప్ప, రత్నప్ప , ఏల్లప్ప,దస్తప్ప, దేవేంద్రప్ప, ఆనందం ,నాగప్ప,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రైవేటీకరణ చేయవద్దు




జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జులై 05 :- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సిపిఐ(ఎంఎల్),సిపిఎం,సిపిఐ మూడు పార్టీలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి బొగ్గుల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా మూడు పార్టీల నాయకత్వంలో ధర్నా చేయడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాంచందర్ ,ఐఎఫ్టియుజిల్లానాయకుడువెంకటేష్,దేవదానం,చంద్రన్న,కొండన్న,బాలు,మధుసూదన్,సంజీవ్, హర్ష వర్ధన్,సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు,సిపిఐ జిల్లా నాయకుడు సురేష్ మరియు

## లిబోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు





గోదావరిఖని జనవాహిని ప్రతినిధి జులై5 :- ఓసిపి-3 ఖుషి భవన్ లో బోనాల జాతర లో బోనమెత్తిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు రామగుండం ఓసిపి -3 సింగరేణి కార్మికుల ఆహ్వాన మేరకు రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వారి సతీమణి మనాలి ఠాకూర్ బోనాల జాతరలో పాల్గొని బోనమెత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించుకొనిరామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని బోనం చెల్లించి కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సత్కరించారు,అదేవిధంగా అక్కడిజిఎంతోమాట్లాడుతూ డ్రైనేజీ రోడ్ల విషయంలో సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి అద్భుత ర్యాంకుతో ట్రిబుల్ ఐటీలో సీట్ సాధించిన మణికంఠ




పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని మంగంపేట గ్రామానికి చెందిన నాయికోటి లక్ష్మీనారాయణ కుమారుడు నాయికోటి మణికంఠ మంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 9.8 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మరియు బాసరలోని ట్రిబుల్ ఐటీలో సీటు సంపాదించడం జరిగింది ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి కూడా ఇంత మంచి స్థాయికి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలను చిన్న చూపు చూసేవారు మణికంఠను చూసి ఇప్పటికైనా తమ పిల్లల్ని ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది గ్రామస్తులు మణికంఠకు ప్రత్యేక శుభాకాంక్షలుహొ తెలియజేశారు.

## కొర్లకుంట గ్రామంలో అండర్ డ్రైనేజ్ అవస్థలు పట్టించుకోండి మహాప్రభువు అంటున్న ప్రజలు



పటాన్చెరువు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో అండర్ డ్రైనేజ్ అవస్థలు పట్టించుకునే నాధులే కరువయ్యారు గ్రామంలో కొన్ని విధులలో చూస్తే డ్రైనేజ్ పొంగి ఇండల్లోకి మురికి నీరు వచ్చిన ఎవరికి చెప్పినా ఎటువంటి ప్రయోజనం లేదని డ్రైనేజ్ మూత తీసి నాలుగు నెలలు అవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఇక్కడి ప్రజలు పడుతున్న బాధను పడుతున్న ఇబ్బందులను తెలియజేయడం జరిగింది. ఇకనైనా పట్టించుకోని డ్రైనేజ్ వ్యవస్థ లోపాలను సరిదిద్దాలని డ్రైనేజ్ మూత తెరిచి ఉండడం వల్ల అందులో ఎవరైనా పడితే పరిస్థితి ఏంటి? ఇవన్నీ పట్టించుకోని మేము పడుతున్న ఇబ్బందులను తొలగించాలని మురికి నీరుతో ఎన్నో రోగాలకు గురవుతున్నామని వారి ఆవేదన తెలిపారు ఇప్పటికైనా పంచాయతీ స్పెషల్ అధికారి వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలని ఇక్కడ ప్రజలు తెలియజేస్తున్నారు.

## రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత విల్లెజ్ లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో పాత విల్లెజ్ లో మొక్కలు నాటడం జరిగింది.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి పిలుపు మేరకు సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు సి.గోదావరి అంజి రెడ్డి సూచన మేరకు బొల్లారం మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ కార్యక్రమాల సందర్భంగా జూలై 5, 6 తేదీల్లో ప్రతి పోలింగ్ బూత్లో సామూహికంగా కనీసం 10 మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని పాత బస్తిలో బీజేపీ నాయకులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు వసంత్,సమ్మయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.